బాగా సిద్ధమైతే.. భేషుగ్గా ర్యాంక్ సిద్ధిస్తుంది

జేఈఈ మెయిన్స్ దేశంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఇంజినీరింగ్ ఎంట్రన్స్ పరీక్ష. ఐఐటీ అడ్వాన్స్‌డ్ ప్రవేశ అర్హత కోసం, ఇతర ఎన్ఐటీల్లో అడ్మిషన్ కోసం నిర్వహించే పరీక్ష. సుమారు 13 లక్షల మంది విద్యార్థులు 16 వేల ఐఐటీ సీట్లు, 40 వేల ఎన్ఐటీ, ఐఐఐటీ, ఇతర కాలేజీ సీట్ల కోసం పోటీపడుతున్నారు. 3 గంటల సమయం, 75 ప్రశ్నలు విద్యార్థుల భవిష్యత్తుని నిర్ణయిస్తాయి. ఈ పరీక్షలో సీటు సాధించడానికి సంవత్సరాలుగా ప్రయత్నిస్తుంటారు. ఇంతటి పోటీ పరీక్షలో మార్కులు సాధించడానికి ప్రతి సబ్జెక్టుకు ఒక ప్రణాళిక, ప్రశ్నల డిస్ట్రిబ్యూషన్, చాప్టర్ డిఫికల్టీ లెవల్ అన్నీ తెలుసుకొని బాగా ప్రిపేర్ కావాలి. ప్రణాళికతో పరీక్షకు సిద్ధమవడం ఎంత ముఖ్యమో, అలాగే చదివినవి ఆ రోజు జ్ఞప్తికి చేసుకొని, పరీక్ష సరిగా రాయడమూ అంతే ముఖ్యం. అందుకే ఈ లాస్ట్ మినిట్ టిప్స్ మీ కోసం..

అడ్మిట్ కార్డు, డాక్యుమెంట్స్

- అడ్మిట్ కార్డులో ఉన్న సెంటర్‌ను ఒక రోజు ముందే మిమ్మల్ని తీసుకెళ్లేవారిని చూసి రమ్మని చెప్పాలి. అడ్మిట్ కార్డులో ఉన్న ఇన్స్ట్రక్షన్‌ను చదివి, సెంటర్‌కు ముందే చేరుకునేలా ప్లాన్ చేసుకోవాలి. ఎందుకంటే ట్రాఫిక్‌లో ఇరుక్కుంటే పడిన శ్రమంతా వృథా అవుతుంది. కాబట్టి అలా కాకుండా చూసుకోవాలి. తీసుకెళ్లాల్సిన అడ్మిట్ కార్డు, ఒరిజినల్ ఐడెంటిటీ ప్రూఫ్, ఫొటోస్, ఇతర వస్తువులను రెడీగా పెట్టుకోవాలి.
- పెన్నులు, వాటర్ బాటిల్ వంటి వాటికి సంబంధించిన రూల్స్ చూసి సిద్ధంగా ఉంచుకోవాలి. చెకింగ్ ఉంటుంది కాబట్టి డ్రెస్ అండ్ ఫుట్‌వేర్ కూడా ప్లాన్ చేసుకోవాలి. స్మార్ట్ వాచీలు వంటి వాటికి పర్మిషన్ ఉండదు. ఇచ్చిన గైడ్‌లైన్స్‌ను అనుసరించాలి.

రెస్ట్ అండ్ రెడీనెస్

- పరీక్షకు ముందు రోజు బాగా నిద్ర పోవాలి. పరీక్షకు వెళ్లే ముందు తప్పక అల్పాహారం తీసుకోవాలి. అవసరమనుకుంటే సెంటర్‌కు లైట్ ఫుడ్ ప్యాక్ చేసుకొని వెళ్లాలి. ప్రశాంతమైన మైండ్‌తో పరీక్షకు వెళ్లాలి. అనవసరంగా ఒత్తిడి ఇచ్చే వాటికి దూరంగా ఉండాలి.

రివిజన్

- కాన్ఫిడెంట్‌గా ఉంటేనే పరీక్ష బాగా రాస్తారు. ఈ సమయంలో కొత్త కాన్సెప్ట్స్ చదివితే అనవసరంగా ఇబ్బంది పడి ఆందోళనకు గురవుతారు. కాబట్టి కొత్త కాన్సెప్ట్స్ జోలికెళ్లవద్దు. చదివిన వాటిని రివిజన్ చేసుకుంటే చాలు.
- ఫార్ములా చూసుకోవడం, థియరిటికల్ కాన్సెప్ట్స్ రీక్యాప్, మాక్స్ అండ్ అనాలిసిస్ చేసుకోవాలి.
- ఇప్పటివరకు రాసిన పరీక్షల్లో చేసిన తప్పులను చెక్ చేసుకోవాలి. దీనివల్ల మళ్లీ అలాంటి తప్పులు చేయకుండా ఉంటారు.
- ప్రీవియస్ పేపర్స్‌ను సాధన చేయాలి. పరీక్ష ఉదయం లేదా మధ్యాహ్నం ఉండే అవకాశం ఉంది. ఆ సమయంలో బ్రెయిన్ యాక్టివ్ ఉండేలాగా ప్రాక్టీస్ చేసుకోవాలి. వీటిని అభ్యాస్ యాప్‌లో కూడా చూసుకోవచ్చు. https://nta.ac.in/Abhyas

పరీక్ష స్ట్రాటజీ

- కాన్ఫిడెంట్‌గా ఉన్న సెక్షన్, మీకంటూ మాక్స్‌లో అలవాటు చేసుకున్న ఆర్డర్‌లో సెక్షన్లను అటెంప్ట్ చేయాలి.
- ప్రతి సెక్షన్‌కు సరిపోయే సమయం ఇచ్చేలా 3 గంటలను ప్లాన్ చేసుకోవాలి. మొదట ఈజీగా ఉన్న ప్రశ్నలను చేసి, ఎక్కువ ప్రాబ్లం అనిపించిన వాటిని తరువాత చేసేలా టైం ప్లాన్ చేసుకోవాలి.
- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన మాక్ రూల్స్ వీడియో చూడాలి. అలాగే పరీక్ష రోజు రూల్స్ చదువుకోవాలి. https://nta.ac.in/Quiz పరీక్ష మొదలు పెట్టే ముందు గైడ్‌లైన్స్ చదవాలి. సేవ్, నెక్స్ట్, మార్క్ ఫర్ రివ్యూ, నెగెటివ్ మార్కింగ్ వంటివి చూసుకోవాలి.
- ప్రశ్నలను పూర్తిగా, కరెక్టుగా చదవాలి. సాల్వ్ చేయాలనుకున్నప్పుడు వాల్యూస్ సరిగా నోట్ చేసుకోవాలి. సింప్లిఫికేషన్ మిస్టేక్స్ చేయవద్దు. న్యూమరికల్ ఎంట్రీలో ఇన్స్ట్రక్షన్స్‌ను బట్టి ఇంటీజెర్ వాల్యూస్ వేయాలి.
- మొదటి ప్రశ్నే డిఫికల్ట్, ఎక్కువ లాంగ్ అనిపిస్తే కంగారు పడవద్దు. ఈజీ, మీడియం, డిఫికల్ట్ అన్ని రకాల ప్రశ్నలుంటాయి. కాబట్టి సరైన ప్రశ్నలను ఎంచుకొని సాల్వ్ చేయాలి.
- అసెర్షన్-రీజన్, స్టేట్‌మెంట్ బేస్డ్ ప్రశ్నలను సరిగా చదివి, స్ట్రాటజీతో అటెంప్ట్ చేయాలి.

టై బ్రేకింగ్ క్రైటీరియా బీటెక్ పేపర్

- అన్ని షిఫ్టుల్లో నిర్వహించిన పరీక్షల స్కోర్‌ని నార్మలైజేషన్ ద్వారా పర్సంటైల్‌గా మారుస్తారు. టై వచ్చినప్పుడు మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ స్కోర్లు, ఆ తరువాత అక్యురసీని బట్టి ర్యాంకు నిర్ణయిస్తారు. ఇంకా టై ఉంటే ఒకే ర్యాంక్ ఇస్తారు.

1. NTA score in Mathematics, followed by,
2. NTA score in Physics, followed by;
3. NTA score in Chemistry, followed by;
4. Candidate with less proportion of a number of attempted incorrect answers and correct answers in all the subjects in the Test, followed by;
5. Candidate with less proportion of a number of attempted incorrect answers and correct answers in Mathematics in the Test, followed by;
6. Candidate with less proportion of a number of attempted incorrect answers and correct answers in Physics in the Test, followed by;
7. Candidate with less proportion of a number of attempted incorrect answers and correct answers in Chemistry in the Test followed by;
8. If there is a tie even after this, candidates will be assigned the same rank.

జేఈఈ మెయిన్స్ బీటెక్ పేపర్

Sno	Category	2024 Percentile Cut off	No of Candidates
1	UR-ALL	93.2362181	97351
2	UR-EWS	81.3266412	25029
3	OBC-ALL	79.6757881	67570
4	SC-ALL	60.0923182	37581
5	ST-ALL	46.6975840	18780
6	UR-PWD	0.0018700	3973

- కటాఫ్ పేపర్ డిఫికల్టీ, పరీక్ష రాసిన విద్యార్థుల సంఖ్యను బట్టి పెరగవచ్చు, తగ్గ వచ్చు. వీలైనంత ఎక్కువ మార్కులైతే తెచ్చుకునే ప్రయత్నం చేయాలి.

January Percentile	Approx Mark (in shifts range)
99.5	184-200
99.00-99.49	165-190
98.00-98.99	145-172
97.00-97.99	128-155
96-96.99	115-142
95.00-95.99	103-132
93.00-93.99	91-115

- పరీక్ష తరువాత కీ అండ్ కీ కాంటెస్టింగ్ ఉంటుంది. ఆ తరువాత పర్సంటైల్ విడుదల చేస్తారు. ఫేజ్ 2 కి అప్లయ్ చేసుకోవాలి.
- ఫేజ్ 1, ఫేజ్ 2 పూర్తయిన తరువాత ర్యాంక్ విడుదల చేస్తారు. అడ్వాన్స్‌డ్ పరీక్షకు అప్లయ్ చేసుకోవాలి. కౌన్సెలింగ్ కోసం https:// josaa.nic.in/ని ఫాలో కావాలి.
- చదివినవి బాగా గుర్తు తెచ్చుకొని, కాన్ఫిడెంట్‌గా పరీక్ష రాస్తే విజయం మీదే.

Sirisha Reddy
Director- Academics
Gyanville Academy
+91 7386660269
www.gyanville.in

భారతదేశంలోని టైగర్ రిజర్వ్‌లు

- దేశంలో టైగర్ రిజర్వులను 1973 ప్రారంభించిన ప్రాజెక్ట్ టైగర్ కింద స్థాపించారు.
- వీటిని భారత ప్రభుత్వ నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ నిర్వహిస్తుంది.
- 2024 డిసెంబర్ నాటికి దేశంలో 57 రక్షిత ప్రాంతాలను టైగర్ రిజర్వులుగా గుర్తించారు.
- టైగర్ రిజర్వుల్లో జాతీయ ఉద్యానవనాలు లేదా వన్యప్రాణుల అభయారణ్యాలు వంటి రక్షిత ప్రాంతాల భాగాలు, అటవీ, అటవీర హిత భూముల కలయికతో బఫర్‌జోన్ వంటి ప్రధాన ప్రాంతం ఉంటుంది.
- రాష్ట్ర ప్రభుత్వాలు NTCA సిఫారసుల ఆధారంగా ప్రాంతాలను టైగర్ రిజర్వులుగా నోటిఫై చేస్తాయి.

రతపాని రిజర్వ్

- రతపాని వన్యప్రాణుల అభయారణ్యాన్ని టైగర్ రిజర్వ్‌గా మధ్యప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది.
- రతపాని ఆ రాష్ట్రంలోని 8వ రిజర్వ్.

వివరాలు

- రతపాని మధ్యప్రదేశ్‌లోని వింధ్యాచల్ పర్వత శ్రేణుల్లో ఉంది.
- దీన్ని మొదటిసారి 1976లో వన్యప్రాణుల అభయారణ్యంగా ప్రకటించారు.
- 2008లో టైగర్ రిజర్వ్‌గా మారడానికి నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ నుంచి ఆమోదం పొందింది.
- ఇది నర్మదా నదికి ఉత్తరం వైపున సమాంతరంగా ఉంది. కోలార్ నది ఈ అభయారణ్యానికి పశ్చిమ సరిహద్దుగా ఉంది.
- దీనిలో పొడి ఆకురాల్చే, తేమతో కూడిన ఆకురాల్చే వృక్షాలు ఉన్నాయి.
- దీనిలో టేకు (55 శాతం విస్తీర్ణం)తో పాటు వెదురు వంటి వృక్షజాతులు ఉన్నాయి. పులి, చిరుతపులి, చింకారా, ఎలుగుబంటి, హైనా, మచ్చలజింక, సాంబార్ జింక, ప్యారడైజ్ ఫ్లై క్యాచర్ (మధ్యప్రదేశ్ రాష్ట్ర పక్షి) వంటి జంతు జాలం ఉంది.
- ఈ అభయారణ్యంలో భీంబెట్కా ఉంది. ఇది రాక్‌షెల్టర్, రాక్‌పెయింటింగ్‌ల సమూహం. ఇది యునెస్కో గుర్తింపు పొందింది.

అచనక్మార్ రిజర్వ్

- ఛత్తీస్‌గఢ్‌లోని అచనక్మార్ ప్రాంతాన్ని టైగర్ రిజర్వ్‌గా గుర్తించారు.

మీకు తెలుసా

వివరాలు

- ఇది ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో ఉంది.
- అచనక్మార్ వన్యప్రాణుల అభయారణ్యాన్ని 1975లో స్థాపించారు. 2009లో టైగర్ రిజర్వ్‌గా ప్రకటించారు.
- ఇది అచనక్మార్-అమర్‌కంటక్ రిజర్వ్‌లు కలిపే కారిడార్‌ను కలిగి ఉంది. వాటి మధ్య పులుల సంచారంలో కీలకపాత్ర పోషిస్తుంది.
- మణియారి నది ఈ రిజర్వు మధ్యలో ప్రవహిస్తుంది.
- ఈ రిజర్వు బైగాస్ తెగలకు ఆవాసం.
- 626 హెక్టార్ల, ప్రధాన పాంత్రంలో 25 అటవీ గ్రామాలు ఉన్నాయి. జనాభాలో 75 శాతం బైగాస్ తెగలకు చెందినవారు ఉన్నారు.
- వృక్ష సంపదను కలిగి ఉంటుంది.
- పులి, చిరుతపులి, బైసన్, ఫ్లయింగ్ స్క్విరల్, చింకార, అడవి కుక్క, హైనా వంటి జంతువులు, 150కు పైగా పక్షి జాతులకు ఇది ఆవాసం.

విద్య, ఉద్యోగ సమాచారం

సుప్రీంకోర్టులో...

సుప్రీంకోర్టులో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 90
- **పోస్టులు:** లా క్లర్క్ కమ్ రీసెర్చ్ అసోసియేట్
- **అర్హతలు:** పోస్టును బట్టి సంబంధిత విభాగంలో లా డిగ్రీ, పీజీ ఉత్తీర్ణతతోపాటు అనుభవం
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 7
- **వెబ్‌సైట్:** https://www.sci.gov.in

ఓఎన్‌జీసీలో...

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జీసీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 108
- **పోస్టులు:** ఎగ్జిక్యూటివ్ (ఇంజినీరింగ్ అండ్ జియోసైన్స్)
- **విభాగాలు:** జియాలజిస్ట్, జియోఫిజిసిస్ట్ (సర్వేస్, వెల్స్), ప్రొడక్షన్ మెకానికల్, డ్రిల్లింగ్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 24
- **వెబ్‌సైట్:** https://ongcindia.com

సీబీఎస్ఈలో...

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 212
- **పోస్టులు:** సూపరింటెండెంట్, జూనియర్ అసిస్టెంట్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 31
- **వెబ్‌సైట్:** https://cbse.gov.in

పోటీ పరీక్షల ప్రత్యేకం

- కరెంట్ అఫైర్స్, ఫిజిక్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

శిలలు, ఖనిజాల్లో ఎక్కువ భాగం ఉండే మూలకం?

గ్రూప్-డి ప్రత్యేకం

జనరల్ సైన్స్, జీకే

1. ఆహార పదార్థాలను నిల్వచేయడానికి ఉపయోగించే పదార్థం?
   1. సోడియం కార్బోనేట్
   2. లాక్టరిక్ ఆమ్లం
   3. అసిటిక్ ఆమ్లం
   4. బెంజోయిక్ ఆమ్లం
2. దేనిలో చర్మం శ్వాసక్రియకు ఉపయోగపడుతుంది?
   1. బొద్దింక 2. కప్ప
   3. సొరచేప 4. తిమింగలం
3. క్లోరోఫిల్‌లోని మెటాలిక్ అయాన్ ఏది?
   1. మెగ్నీషియం 2. ఇనుము
   3. జింకు 4. కోబాల్ట్
4. కణాల ఆత్మహత్య అని వేటిని అంటారు?
   1. లైజోజోమ్స్ 2. రైబోజోమ్స్
   3. న్యూక్లియోజోమ్స్ 4. గోల్గీ బాడీ
5. కుళ్లిన సేంద్రియ పదార్థం కోనిఫెర్స్ అటవీ నేలలో ఉండేది?
   1. ఎ హారైజను 2. బి హారైజను
   3. సి హారైజను 4. ఓ హారైజను
6. నీటి ఉపరితలం మీద ఏర్పడిన అలలు దేనికి ఉదాహరణ?
   1. తిర్యక్ అలలు 2. దీర్ఘ అలలు
   3. స్థిర అలలు 4. పురోగామి అలలు
7. టైఫాయిడ్ వల్ల శరీరంలో ఏ భాగం ప్రభావితమవుతుంది?
   1. గుండె 2. గొంతు
   3. పేగు 4. ఊపిరితిత్తులు
8. వంటగదిలో బేకింగ్ పౌడర్‌గా కింది దేన్ని వినియోగిస్తారు?
   1. సోడియం బైకార్బోనేట్
   2. పొటాషియం నైట్రేట్
   3. సోడియం క్లోరైడ్
   4. సోడియం కార్బోనేట్
9. ఓజోన్ పొర తగ్గుదలకు కారణమైన వాయువు?
   1. క్లోరోఫ్లోరో కార్బన్
   2. కార్బన్ మోనాక్సైడ్
   3. కార్బన్ డై ఆక్సైడ్
   4. నైట్రస్ ఆక్సైడ్
10. వైమానికుడు నడిపే మొట్టమొదటి హెలికాప్టరును కనుగొన్నది?
    1. ఎడిసన్ 2. హిల్లర్
    3. లారెన్స్ 4. కోర్ను
11. బాయిల్స్ సూత్రం వేటి మధ్య సంబంధానికి చెందినది?
    1. పరిమాణం, సాంద్రత
    2. పీడనం, పరిమాణం
    3. పీడనం, ఉష్ణోగ్రత
    4. పరిమాణం, ఉష్ణోగ్రత
12. గంధకాన్ని రబ్బర్‌తో కలిపి వేడిచేయటాన్ని ఏమంటారు?
    1. గాల్వనైజేషన్ 2. సల్ఫోనేషన్
    3. వల్కనైజేషన్ 4. బేసెమిరైజేషన్
13. ఎయిడ్స్‌ని ఏ సంవత్సరంలో కనుగొన్నారు?
    1. 1980 2. 1981
    3. 1982 3.1983
14. పాలు దేని కొల్లాయిడ్ ద్రావణం?
    1. కొవ్వులో నీరు విక్షేపణ చెందగా ఏర్పడేది
    2. నీటిలో కొవ్వు విక్షేపణ చెందడం వల్ల ఏర్పడేది
    3. కొవ్వులో మాంసకృత్తులు విక్షేపణ చెందగా ఏర్పడేది
    4. మాంసకృత్తుల్లో కొవ్వు విక్షేపణ చెందగా ఏర్పడేది
15. ఆడియో టేపులు దేనితో పూతపూస్తారు?
    1. అల్యూమినియం ఆక్సైడ్
    2. సిల్వర్ అయోడైడ్
    3. ఫెర్రిక్ ఆక్సైడ్
    4. పొటాషియం నైట్రేట్
16. కింది వాటిని జతపర్చండి?
    ఎ. అనిమోమీటర్ 1. అధిక ఉష్ణోగ్రత
    బి. టాకోమీటర్ 2. యంత్ర సామర్థ్యం
    సి. పైరోమీటర్ 3. భ్రమణ వేగం
    డి. డైనమోమీటర్ 4. ద్రవ వేగం
    1. ఎ-2, బి-1, సి-3, డి-4
    2. ఎ-3, బి-4, సి-2, డి-1
    3. ఎ-4, బి-3, సి-1, డి-2
    4. ఎ-4, బి-3, సి-2, డి-1
17. ఆక్సిజన్ కిరణజన్య సంయోగక్రియ ద్వారా ఏర్పడుతుంది. ఇది దేని నుంచి వస్తుంది?
    1. కార్బన్ డై ఆక్సైడ్
    2. భూమి నుంచి గ్రహించిన కార్బోనేట్
    3. ఖనిజ కారకాల ఆక్సైడ్స్
    4. నీరు
18. సముద్రపు మట్టానికి పై ఉన్న ఎత్తును కొలిచే సాధనం?
    1. హిస్సోమీటర్ 2. లాక్టోమీటర్
    3. హైగ్రోమీటర్ 4. హైడ్రోమీటర్
19. శిలల మీద పెరిగే మొక్కలను ఏమంటారు?
    1. లితోఫైట్స్ 2. ఎరిమోఫైట్స్
    3. చారోఫైట్స్ 4. ఆక్సిలోఫైట్స్
20. హైడ్రోజన్ బాంబులో ఉండే సూత్రం?
    1. అణు సంలీనం 2. అణు విచ్ఛిత్తి
    3. 1, 2 4. ఏదీకాదు
21. నీటి లోపలి ధ్వని తరంగాలను కొలిచే సాధనం?

    1. హైడ్రోఫోన్ 2. జైరోస్కోప్
    3. ఏపీటీయూస్కోప్ 4. ఫొటోమీటర్
22. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
    1. పీయూష గ్రంథి 2. అడ్రినల్ గ్రంథి
    3. పాంక్రియాస్ 4. ఓవరీ
23. కంటిలో ఏ కణాల రంగులు వ్యత్యాసాన్ని గుర్తించగలవు?
    1. రాడ్స్ 2. కోన్స్
    3. కార్నియా 4. ఏదీకాదు
24. శిశువు లింగ నిర్ధారణ ఎప్పుడు తెలుసుకోవచ్చు?
    1. స్పెర్మ్ ప్రవేశ సమయం
    2. ఓవమ్ ఫలదీకరణ
    3. గర్భధారణ జరిగిన ఆరు నుంచి ఏడు వారాల సమయం
    4. మూడో నెల గర్భధారణ సమయం
25. మనిషి కిడ్నీలో ఏర్పడే రాళ్లలో అధికంగా ఉండేది?
    1. కాల్షియం ఆక్సలేట్
    2. సోడియం ఎసిటటేట్
    3. మెగ్నీషియం సల్ఫేట్
    4. కాల్షియం
26. మానవ శరీరంలోని ఏ అంగంలో లింఫాసైట్ కణాలు ఏర్పడతాయి?
    1. కాలేయం 2. పొడవైన ఎముక
    3. క్లోమం 4. ప్లీహం
27. శిలలు, ఖనిజాల్లో ఎక్కువ భాగం ఉండే మూలకం?
    1. ఇనుము (ఐరన్) 2. కార్బన్
    3. సిలికాన్ 4. సోడియం
28. విద్యుత్తు ఫ్యూజ్ తీగలో వాడే పదార్థంలో ఉండాల్సిన గుణం?
    1. అధిక నిరోధకత
    2. అల్ప నిరోధకత
    3. అల్ప ద్రవీభవన స్థానం
    4. అధిక ద్రవీభవన స్థానం
29. దగ్గరి వస్తువులను చూడలేకపోవడాన్ని వేటి ద్వారా సరిచేయవచ్చు?
    1. పుటాకార కటకం
    2. కుంభాకార కటకం
    3. పుటాకార-కుంభాకార కటకం
    4. కుంభాకార-పుటాకార కటకం
30. లేజర్ ఆధార శాస్త్రీయ సూత్రాలను మొదట వెల్లడించింది?
    1. ఛార్లెస్ డార్విన్ 2. ఛార్లెస్ టావెన్స్
    3. ఛార్లెస్ బాబేజి
    4. క్రిస్టియన్ హైజిన్స్
31. డాప్లర్ ఎఫెక్టకు దేనితో సంబంధం?
    1. ధ్వని 2. కాంతి
    3. అయస్కాంత శక్తి
    4. ఎలక్ట్రోమాగ్నటిక్ ఇండక్షన్
32. ఆవర్తన పట్టిక స్థాపకుడైన డి.ఐ మొండలీవ్ ఏ దేశానికి చెందినవారు?
    1. రష్యన్ రసాయన శాస్త్రవేత్త
    2. బ్రిటిష్ భౌతిక శాస్త్రవేత్త
    3. అమెరికన్ జీవ శాస్త్రవేత్త
    4. జర్మన్ పర్యావరణ శాస్త్రవేత్త
33. మానవ శరీరంలోని ఏ భాగాన్ని క్షయ వ్యాధి హాని కలిగిస్తుంది?
    1. ఊపిరితిత్తులు 2. మూత్రపిండాలు
    3. కండ్లు 4. చెవులు
34. పొట్టలోని లోపలి భాగాన్ని పరీక్షించడానికి డాక్టర్లు ఎండోస్కోపీని వాడతారు. ఇది ఏ సూత్రం మీద పనిచేస్తుంది?
    1. కాంతి పరివర్తన
    2. కాంతి విస్తరణ
    3. కాంతి వక్రీభవనం
    4. పూర్తిగా అంతర్గత కాంతి పరివర్తన
35. క్రోనో మీటర్‌ను కనుగొన్నది?
    1. జాన్ హారిసన్ 2. ఫాకాల్ట్
    3. మాలెట్ 4. పాల్సన్
36. వెల్లులి శాస్త్రీయ నామం?
    1. గీటిస్ విపిఫెర
    2. ఏలియం సటైవమ్
    3. సిట్రస్ లైమస్
    4. బ్రాసిక ఒలేరేసియ
37. మొదటి యాంత్రిక కంప్యూటర్‌ను 1642లో తయారు చేసింది?
    1. పాస్కల్ 2. ఛార్లెస్ బాబేజ్
    3. హోవార్డ్ అకీస్ 4. జె.పి. ఎస్పర్ట్
38. అరటి పండు ఏ విటమిన్‌కు వనరు?
    1. ఎ 2. బి 3. సి 4. డి
39. పుట్టగొడుగులు ఏ జీవరాశికి చెందినవి?
    1. ఆల్గే 2. ఫారెన్స్
    3. ఫంగి 4. లీచెన్స్
40. యూనివర్సల్ లా ఆఫ్ గ్రావిటేషన్‌ను కనిపెట్టిన వ్యక్తి?
    1. కెప్లర్ 2. గెలీలియో
    3. న్యూటన్ 4. కోపర్నికస్
41. క్షార భూమి మీద పెరిగే చెట్లను ఏమంటారు?
    1. హాలోఫైట్స్ 2. హైడ్రోఫైట్స్
    3. మెసోఫైట్స్ 4. థాలోఫైట్స్
42. విమానం సూపర్‌సానిక్ వేగాన్ని దేని ద్వారా ప్రకటిస్తారు?
    1. మాచ్ నంబర్ 2. డెసిబుల్
    3. హార్ట్జ్ 4. ఏదీకాదు

సమాధానాలు

1.4	2.2	3.1	4.1
5.4	6.1	7.3	8.1
9.1	10.4	11.2	12.3
13.2	14.2	15.3	16.3
17.4	18.1	19.1	20.3
21.1	22.3	23.2	24.3
25.1	26.4	27.3	28.3
29.2	30.4	31.1	32.1
33.1	34.4	35.1	36.2
37.1	38.2	39.3	40.3
41.1	42.1		

1. జాతీయ విపత్తు నివారణ అథారిటీ చైర్మన్ ఎవరు?
   1. రాష్ట్రపతి 2. ఉప రాష్ట్రపతి
   3. ప్రధాన మంత్రి
   4. కేంద్ర హోంమంత్రి
2. జాతీయ విపత్తు నిర్వహణ ఏ మంత్రిత్వ శాఖలో ఉంది?
   1. హోం మంత్రిత్వ
   2. వ్యవసాయ 3. పరిశ్రమలు
   4. పర్యావరణ
3. జాతీయ విపత్తు కార్యనిర్వాహక కమిటీ పదవీ రీత్యా చైర్మన్ ఎవరు?
   1. కేంద్ర హోంమంత్రి
   2. కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి
   3. కేంద్ర హోం శాఖ కార్యదర్శి
   4. క్యాబినెట్ కార్యదర్శి
4. జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీలోని సభ్యుల సంఖ్య?
   1. 12 2. 9 3. 19 4. 10
5. జిల్లా విపత్తు నిర్వహణ అథారిటీ సభ్యుల సంఖ్య ?
   1. 7 2. 8 3. 9 4. 10
6. పంచాయతీరాజ్ వ్యవస్థ ఎన్నో రాజ్యాంగ సవరణ ద్వారా అమల్లోకి వచ్చింది?
   1. 72 2. 73 3. 75 4. 64
7. విపత్తు నిర్వహణ విభాగం కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం నుంచి కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోకి ఎప్పుడు వచ్చింది?
   1. 2001 2. 2002
   3.2003 4. 2005
8. ఐక్యరాజ్య సమితి ఏ దశాబ్దాన్ని 'అంతర్జాతీయ విపత్తుల తగ్గింపు' దశాబ్దంగా ప్రకటించింది?
   1. 1980 2. 2000
   3. 1909 4. 2010
9. హ్యోగో కార్యచట్రం ఎప్పటి నుంచి ఎప్పటి వరకు అమల్లో ఉంది?
   1. 2000-2010 2. 2003-2013
   3. 2005-2015 4. 2006-2016
10. వేగంగా సంభవించే విపత్తు?
    1. భూకంపం 2. మెరుపు వరద
    3. రసాయన ప్రమాదం
    4. పైవన్నీ
11. భూకంపాలు ఎక్కువగా ఏ ప్రాంతంలో వస్తాయి?
    1. భూఫలక సరిహద్దుల వద్ద
    2. భూ కేంద్రం వద్ద
    3. భూ ఫలకల ఉపరితలం వద్ద
    4. పైవన్నీ
12. క్రాకటోవా అగ్ని పర్వతం బద్దలవడం కారణంగా ఇండోనేషియాలో సునామీ ఎప్పుడు సంభవించింది?
    1. 1983 2. 1883
    3. 1973 4. 1973
13. కింది వాటిలో సునామీని కలిగించిది?
    1. సముద్రగర్భంలో భూకంపం
    2. సముద్రగర్భంలో అగ్నిపర్వత పేలుడు
    3. చంద్రుని గురుత్వాకర్షణ
    4. పైవన్నీ
14. సునామీ తీవ్ర విధ్వంసాన్ని సృష్టించే ప్రాంతం?
    1. సముద్ర అంతర్భాగంలో
    2. సముద్ర ఉపరితలంపై
    3. తీర ప్రాంతంలో 4. పైవన్నీ
15. భూకంప విపత్తు తీవ్రతను తగ్గించే వ్యూహం?
    1. ముందస్తు హెచ్చరిక
    2. భవన నిర్మాణ డిజైన్
    3. వృక్ష సంపదను పెంచడం
    4. జంతు సంపదను పెంచడం
16. భూ కంపాన్ని కొలిచే సాధనం?
    1. కార్టోగ్రాఫ్ 2. టెలీగ్రాఫ్
    3. సిస్మోగ్రాఫ్ 4. ఇంటర్‌గ్రాఫ్
17. ఒకే ఒకరకమైన తీవ్రత గల భూకంపాలను పొందే ప్రదేశాలను కలుపుతూ గీసిన రేఖలను ఏమంటారు?
    1. హోమ్‌సీస్మల్ 2. ఐసోసీస్మల్
    3. ఐసోథర్మల్ 4. ఐసోక్లినికల్
18. ఒక సమయంలో భూకంపాలను పొందిన ప్రదేశాలను కలుపుతూ గీసిన రేఖలను ఏమంటారు?
    1. హోమ్‌సీస్మల్ 2. ఐసోథర్మల్
    3. ఐసోసీస్మల్ 4. ఐసోబార్

సమాధానాలు

1.1	2.1	3.3	4.2
5.1	6.2	7.2	8.3
9.3	10.4	11.1	12.2
13.3	14.3	15.2	16.3
17.2			

జీజీకే పబ్లికేషన్స్, హైదరాబాద్